www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 24 అక్టోబర్ 2025

వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-కాకినాడ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వచ్చే మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో 24 గంటలూ అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అక్టోబరు 23 రాత్రి నుంచి 27వ తేదీ రాత్రి వరకూ పైన పేర్కొన్న సిబ్బంది ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ఫిర్యాదులను టెలిఫోన్ ల్యాండ్ లైన్ నెం 0884 2356801కు, మెయిల్ egosupdtd@nic.in ద్వారా పంపించాలని సూచించారు.

హైరిస్క్ కేసులపై నిర్లక్ష్యం..

- గర్భిణులకు అవగాహన కల్పించని వైనం
- నిర్లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది తీరు
- పిఠాపురం ప్రసూతి మరణంతో ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పిఠాపురం ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో ఒక మహిళ మృతి చెందడం కలకలం రేగింది. హైరిస్క్ కేసుగా వున్నప్పటికీ స్థానిక వైద్యులు సాధారణ ప్రసవం చేసి ప్రాణాలు తీసేశారంటూ ఆమె బంధువులు ఆరోపించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు గ్రామానికి చెందిన దొండపాటి శ్రీదుర్గ (25) మృతి చెందడంపై బంధువులు ఆందోళన వ్యక్తం చేసి వైద్యులు తీవ్ర నిర్లక్ష్య వైఖరిని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విషయమై పిఠాపురం ఎంఎల్‌ఎ, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సైతం స్పందించి ప్రసూతి సమయంలో వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు అదేశాలు జారీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిన అనంతరం అపస్మారక స్థితికి చేరుకోవడం, కాకినాడ ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన సంఘటనపై ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రసూతి మరణాలపై ఎప్పటికప్పుడు మెటర్నల్ డెత్ ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. శ్రీదుర్గ ప్రసూతి మరణంపై తక్షణం నివేదిక పంపించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన నేపథ్యంలో డిసిఎం ఆదేశాలను అధికారులు పట్టించుకుంటారా..ఇప్పటికైనా వారి తీరు మారుతుందా అనే పలు సందేహాలు ఈ సందర్భంగా వ్యక్తం అవుతున్నాయి.

ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 1 వరకూ కాకినాడ జిల్లాలో 15,696 గర్భిణులు నమోదై ఉన్నారు. వీరిలో 667 మంది హైరిస్క్ గర్భిణులను అధికారులు గుర్తించారు. ఈ కాలంలో జిల్లాలో 10,315 ప్రసవాలు జరగగా వీటిల్లో 5,483 సిజేరియన్లు ఉన్నాయి. ప్రభుత్వాసుపత్రులలో 6,576 ప్రసవాలు అయ్యాయి. ఇదే సందర్భంలో 3,737 ప్రసవాలు ప్రైవేటు ఆస్పత్రుల్లో జరిగాయి. 2చ624 సిజేరియన్లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో, 2,859 ఆపరేషన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లో నిర్వహించారు.

అధికారుల నిర్లక్ష్యం

నవ మాసాలు మోసి ఉమ్మ నీటితో మరో ప్రాణికి ఊపిరి పోస్తున్న గర్భిణులకు మెరుగైన వైద్యం కొరవడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు మరణాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో అనేక ముందస్తు చర్యలు చేపడుతున్నా గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అధికారులు, యంత్రాంగం పూర్తిస్థాయిలో అవగాహన కల్పించలేకపోతున్నారు. మరోవైపు వైద్య సేవల్లో కొందరు సిబ్బంది, వైద్యులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. హైరిస్క్ కేసులను గుర్తించడంతో కూడా లోపాలు కనిపిస్తున్నాయి. గుర్తించినా వారికి వైద్య సేవలను అందించడంలో కూడా నిర్లక్ష్యం కనిపిస్తుంది. దింతో పలువురు బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే మరణిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ వరకూ తూరంగి, రాచపల్లి, ఎవి.నగరం, తేటగుంట, చేబ్రోలు, సీతారామ నగర్ –పిహెచ్‌సిల పరిధిలో నలుగురు తల్లులు డెలివరీ తర్వాత మరణించారు. ఈ నెలలో ముగ్గురు మృతి చెందారు. ఇదే కాలంలో 106 మంది నవజత శిశువులు కూడా మరణించారు.

పిఠాపురం ప్రభుత్వాసుపత్రి వద్ద మృతురాలి బంధువుల ఆందోళన

వైద్యుల నిర్లక్ష్యం.. గర్భిణులకు శాపం

వైద్యుల నిర్లక్ష్యం గర్భిణులకు శాపంగా మారుతోంది. తాజాగా పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో అదే జరిగింది. చేబ్రోలుకి చెందిన శ్రీ దుర్గ హైరిస్క్ గర్భిణిగా నమోదయింది. ఆమెకు ఉమ్మ నీరు తక్కువగా ఉండడంతో హైరిస్క్ వైద్యం అవసరం. ప్రత్యేక పర్యవేక్షణలో పురుడు పోయాల్సి ఉంది. ఆమె 9వ నెల రావడంతో మరోసారి చెకప్ కోసం పిఠాపురం ప్రభుత్వ ఆస్పత్రికి రాగా ఇక్కడి వైద్యులు కాకినాడ జిజిహెచ్‌కు రిఫర్ చేయాల్సి ఉంది. అక్కడ బ్లడ్ బ్యాంక్ సహా అవసరమైన పలు వైద్య సదుపాయాలు ఉంటాయి. అత్యవసర వైద్యం కూడా అందుబాటులో ఉంటుంది. అయితే పిఠాపురంలో వైద్యులు ఎందుకు ఇక్కడే సాధారణ డెలివరీ చేసారనేది బాధితుల ప్రశ్న. ఆమె ఇక్కడ బిడ్డకి జన్మనివ్వగా ఆ తర్వాత కాకినాడ జిజిహెచ్ కు రిఫర్ చేశారు. అప్పటికే ఆమెకు తీవ్ర స్థాయిలో రక్త స్రావం అయింది. చివరకు జిజిహెచ్‌లో తుది శ్వాశ విడిచింది. దీంతో ఆగ్రహించిన బంధువులు పిఠాపురం ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ట్యుబెక్టమీ ఆపరేషన్లు చేసినప్పుడు కూడా ఇక్కడి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆపరేషన్లు చేయించుకున్న పలువురు రోగులకు ఇన్‌ఫెక్షన్ రావడంతో ప్రైవేటు ఆస్పత్రుల్లో మరోసారి వైద్యం చేయించుకుని ప్రాణాలతో బయట పడ్డారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు బాధితులు ఫిర్యాదులు చేసినప్పటికీ వైద్య విధాన పరిషత్ జిల్లా స్థాయి అధికారి అండదండలతో పిఠాపురం ఆసుపత్రి వైద్యులపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అప్పట్లో బాధితులు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అప్పటి నుంచి ఇక్కడి వైద్యులపై అనేక అవినీతి, నిర్లక్ష్యపు ఆరోపణలు వెల్లువెత్తుతునే ఉన్నాయి. అయినా బాధితులకు ఊరట కలిగించే చర్యలకు అధికారులు పూనుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇదే వైద్యుల నిర్లక్ష్యం మరోసారి బయట పడింది. వారి ఇష్టారాజ్యంతో ఒక బాలింత మృతి చెందింది. దీంతో ఇక్కడ వైద్యం చేయించుకోవాలంటేనే గర్భిణులు హడలిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పిఠాపురం సిహెచ్‌సిలో అధికారుల విచారణ

ప్రజాశక్తి-పిఠాపురం, గొల్లప్రోలు

పట్టణంలోని సిహెచ్‌సిలో చేబ్రోలుకు చెందిన బాలింత శ్రీదుర్గ మరణం నేపథ్యంలో కాకినాడ జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, పాడా పీడీ చైత్రవర్షిణి, జిజిహెచ్ వైద్యులు డి.అనురాగమయి, మాణిక్యం, శేషేంద్ర శర్మలతో కూడిన బృందం గురువారం సిహెచ్‌సిలో విచారణ చేపట్టారు. ఆస్పత్రి పరిసరాలను, ఇన్, ఔట్ పేషెంట్ బ్లాకులు, ప్రసూతి విభాగాన్ని పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మీడియాతో మాట్లాడారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన డి.శ్రీదుర్గ ఈ నెల 13న డెలివరీ నిమిత్తం పిఠాపురం సిహెచ్‌సిలో చేరిందన్నారు. 14న ఆడబిడ్డకు జన్మనిచ్చిన అనంతరం అధిక రక్తస్రావం వల్ల ఆమెను కాకినాడ జిజిహెచ్‌కు రిఫర్ చేశారని, అక్కడ ఆమె మృతి చెందిందని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ కమిటీ వేశారని, దీనిలో భాగంగా సిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ సుజాత, నర్సులు, పారా మెడికల్ సిబ్బందిని విచారించినట్టు తెలిపారు. శ్రీదుర్గ తల్లి, సోదరి, సోదరుడి నుంచి సమాచారం సేకరించామని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి

చేబ్రోలు పిహెచ్‌సిలో అధికారుల తనిఖీ

గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు పిహెచ్‌సిని డిఐఒ కెవి.సుబ్బరాజు, డిపిహెచ్ టి.నీలవేణి గురువారం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఇటీవల గ్రామానికి చెందిన బాలింత దొండపాటి శ్రీదుర్గా మరణానికి సంబంధించి ఆసుపత్రిలో ఆమెకు అందించిన రిజిస్ట్రేషన్ వైద్య సేవల గురించి ఆసుపత్రి పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించాలని ప్రసూతి వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపిహెచ్ఒ కిషోర్ రామ్మోహన్, సూపర్వైజర్ నాని గంగాధర్ పాల్గొన్నారు.

సెజ్ నిర్వాసితులకు బ్యాంకు నోటీసులు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తమూలపేటలో 2019లో పిల్లలు చదువులు, ఆడపిల్లల పెళ్లి కోసం తీసుకున్న రుణాలు కొన్ని రోజులు సక్రమంగా కట్టినప్పటికీ జాంపేట అర్బన్ బ్యాంకు అధికారులు ఇళ్ల స్వాధీనం చేసుకుంటామని నోటీసులు ఇస్తున్నారని ఎస్ఇజెడ్ పునరావాస బాధితులు వాపోతున్నారు. ఎస్ఇజెడ్ వచ్చిన పాపానికి నరకయాతన అనుభవిస్తున్నామని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి తమకు న్యాయం చేయాలని నిర్వాసితులు మాత సత్తిబాబు, మాత అబ్బులు, దడాల విద్యాసాగర్, ప్రేమ్ కుమార్, అచ్చియ్యమ్మ, సత్యవతి తదితరులు తెలిపారు.

నిరసన తెలుపుతున్న బాధిత పునరావాస ప్రజలు

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మామిడి, పామాయిల్, కర్ర పెండలం, కూరగాయల సాగులో వ్యవసాయాధికారుల సూచనల మేరకు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన అధికారి సిరిల్ అన్నారు. గురువారం కట్టమూరులో కె.సత్య శైలజ అధ్యక్షతన జరిగిన ఉద్యాన పంటల సాగు రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించటం వల్ల తక్కువ నీటివసతి, తక్కువ పెట్టుబడితో తక్కువ ఎరువులు, పురుగు మందులు వినియోగించటం ద్వారా అధిక దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చన్నారు. తీగ జాతి కూరగాయలు పండించే రైతులు శాశ్వత పందిళ్ల వేసుకోవడానికి ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.లక్ష రాయితీ అందిస్తోందన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు నూరు శాతం మొక్కల రాయితీ, మొదటి నాలుగేళ్లకు ఎకరానికి ఎరువులు, పురుగు మందుల నిమిత్తం రూ.8400 సహాయం అందజేస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీలు, సహకారం వివరించారు. ఎం.జానకి, సానిపిని రామకృష్ణ, దవులూరి రాజేష్, వి.రామకృష్ణ, తుమ్మలపల్లి దుర్గారావు, ఉద్యాన సహాయకులు సిహెచ్ అపర్ణ, కె.రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

పలుచోట్ల కుండపోత

ప్రజాశక్తి-గొల్లప్రోలు, సామర్లకోట

గొల్లప్రోలు మండలంలో గురువారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. పట్టణంలో జగనన్న కాలనీలో రోడ్లపై నీరు చేరి బురదమయంగా మారింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. రోడ్లపై నీరు చేరడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. వర్షం కారణంగా పంట పొలాల్లోనికి వర్షపు నీరు భారీగా చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సామర్లకోటలో కుండపోత వర్షం కురిసింది. దఫదఫాలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జలాలు ఇళ్ల మధ్యలోకి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షపు జలాలు డ్రెయిన్‌లలోకి చేరుకోగా అవి పొంగి ప్రవహించడంతో మురుగు అంతా రోడ్ల పైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. రాత్రి కురిసిన వర్షాలకు పెద్దాపురం రోడ్డులోని నంబర్ టు మార్కెట్ నుంచి స్టేషన్ సెంటర్ వరకు జగ్గమ్మగారి పేట, మఠం సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, ప్రెసిడెంట్ గారి వీధి, వెలమ వీధి, గణపతి నగరం వంటి ప్రాంతాలాన్నీ వర్షపు జలాలతో నిండుకుని గహాల్లోకి జలాలు చేరుకోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

జగ్గమ్మగారి పేటలో వర్షం ముంపులో ఉన్న ఇళ్లు

22వ వార్డులో వర్షపు జలాలకు నిండుకున్న మున్సిపల్ మరుగుదొడ్డి సెప్టిక్ ట్యాంక్ నిండి ఆ జలాలు పైకివచ్చి ఇళ్లలోకి చేరుకోవడంతో జలాల నుంచి వచ్చే దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వార్డు ప్రజలు వాపోయారు. ఈ విషయంలో అధికారులు తక్షణం సపండించాలని వార్డు ప్రజలు కోరారు.

భీమేశ్వరాలయంలో ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి-సామర్లకోట

సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయంలో పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీకమాసం రెండోరోజు పూజల్లో భాగంగా గురువారం ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వెంకట సూర్య ప్రకాశరావు విశాఖపట్టణం నుంచి, సౌత్ సెంట్రల్ రైల్వే కన్స్ట్రక్షన్స్ చీఫ్ ఇంజనీర్ వి.సూర్యనారాయణ కుటుంబం స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారి బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీశ్ మోహన్ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు.

ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది

క్రీడాకారుల ఎంపికలు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్కూల్ గేమ్స్‌లో పాల్గొనే డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపిక గురువారం ప్రారంభమైంది. స్థానిక మహారాణి కళాశాలలో గురువారం డివిజన్ స్థాయి వాలీబాల్ టీము క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. అండర్ 17 విభాగంలో బాల బాలికలకు సంబంధించి ఈ క్రీడాకారుల ఎంపిక జరిగింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మిగిలిన క్రీడలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక జరగలేదని స్కూల్ గేమ్స్ డివిజనల్ కో ఆర్డినేటర్ కామిరెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. త్వరలోనే మిగిలిన క్రీడలకు సంబంధించి డివిజన స్థాయి క్రీడాకారుల ఎంపిక జరుగుతుందన్నారు. పీడీలు కె.సుబ్రహ్మణ్యం, ఎం,.సుబ్బారావు, వరసాధనం, శ్రీను, గోట్ని, వీరబాబు, శేఖర్, సునయిన, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పట్టించుకునే వారే లేరు

ప్రజాశక్తి - పెద్దాపురం

కార్మికుల అనేక సమస్యలతో సతమతం అవుతున్నా వారిని పట్టించుకునే నాథుడే లేడని, కార్మికుల సమస్యలపై చర్చించి పోరాటాల రూపకల్పనకు సిఐటియు మహాసభలు నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి తెలిపారు. ఈ నెల 25,26 తేదీల్లో పెద్దాపురంలో సిఐటియు జిల్లా 12వ మహాసభల విజయవంతానికి సిఐటియు విస్తత సమావేశం గడిగట్ల సత్తిబాబు అధ్యక్షతన పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలోచ గురువారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా శేషబాబ్జి హాజరై ప్రసంగించారు. కాకినాడ జిల్లాల్లో కార్మికులు అనేక సమస్యలతో బాధ పడుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేస్తామని ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి చెబుతున్నా నేటికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయకుండా సంక్షేమ బోర్డును పక్కన పడేసిందన్నారు. కనీసం పనులు లేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మిడ్డేమిల్, వివోఎ వంటి అనేక మంది స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి నేటికి ఒక్కరూపాయి కూడా వేతనాలు పెంచలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు పని భారం పెరుగుతుందని దానిని నివారించడానికి చర్యలు కనపడడం లేదని అన్నారు. కార్మికులు పిఎఫ్, ఇఎస్ఐ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యలన్నింటిపైనా చర్చించి భవిష్యత్ కర్తవ్యాలనురూపొందించడానికి మహాసభలో చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, శ్రీనివాస్, సూరిబాబు, టిఎల్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దువ్వా శేషబాబ్జి

వేద పాఠశాల పనుల పరిశీలన

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక సామర్లకోట రహదారిలో డిఎస్‌పి కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వేద పాఠశాల నిర్మాణ పనులను గురువారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. అనంతరం ఆయన ఆర్‌డిఒ కార్యాలయ ఆవరణలోని పి-4 కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.శ్రీరమణి, తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి, ఎఎంసి చైర్మన్ నూనె మంగా లక్ష్మి, నిమ్మకాయల రంగనాగ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి -కరప

రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, స్కీమ్ వర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ అన్నారు. గురువారం కరపలో భవన నిర్మాణ కార్మికుల భవనంలో సిఐటియు కరప నగర విస్తత సమావేశం మేరీ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని రవాణా రంగం కార్మికులకు, అసంఘటిత రంగం కార్మికులకు ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కరప మండల సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా పి.వీరవేణి, కో కన్వీనర్‌గా కె.సత్య, వీర్రాజు, ఆర్.వెంకటలక్ష్మి ఎనిమిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మొత్తం 13 మందితో మండల కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, సుధా, అనంతలక్ష్మి, రత్నకుమారి పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన సిఐటియు మండల కమిటీ సభ్యులు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ శివనాగు

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

అక్టోబర్ 21 నుంచి ప్రారంభమైన పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివనాగు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస అమరవీరుల దినోత్సవంపై వారికి వివరించారు. పోలీస్ స్టేషన్లో విధి నిర్వహణలో ఎలా నిర్వహిస్తారో దానిపై వారికి క్లుప్తంగా తెలిపారు. పిస్టల్ వాడకం, వైర్లెస్ సెట్ చట్టాలపై వారికి తెలపడం జరిగింది. చిన్నారుల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివతరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ నాగు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసిరెడ్డి కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి మాజీ సర్పంచ్ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గురువారం పలువురు పరామర్శించారు. ప్రత్తిపాడు మాజీ ఎంఎల్‌ఎ వరుపుల సుబ్బారావు, నర్సీపట్నం మాజీ ఎంఎల్‌ఎ పెట్ల ఉమా శంకర్, వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, తుని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొయ్య మురళి, శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు, వైసిపి జిల్లా నాయకులు అల్లి రాబాబు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేవుళ్ల మృతి వైసిపికి తీరని లోటు అన్నారు. ఆయన కుమారుడు వాసిరెడ్డి జమీల్‌ను ఓదార్చారు.

తాళ్లరేవులో నేలకొరిగిన పంట పొలాలు

ప్రజాశక్తి -తాళ్లరేవు

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, గాలివానకు పలుచోట్ల పంట పొలాలు నేలకొరిగాయి. వరి పంట ఈనిక దశలో, గింజ తోడుకునే దశలో ఈ అకాల వర్షాలు రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల పంట పొలాల్లో నీరు దిగక వరి పంటకు నష్టం వాటిల్లింది. మండలంలోని లోతట్టు ప్రాంతాలు ఎడతెరిపిలేని వర్షంతో జలమయం అయ్యాయి.

వైన్ షాపుల్లో ఎంఎల్‌ఎ చినరాజప్ప తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలోని వైన్ షాపులను గురువారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మద్యం కొనుగోలుదారులతో మాట్లాడుతూ ఎంఆర్‌పి ధరలకు మద్యం అమ్ముతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రంగనాగ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడఆడరు. ఈ ఘటన చిట్యాల శివారులో గురువారం చోటు చేసుకుంది. చిట్యాలకు చెందిన కట్ట మణికంత, ఎస్.కె.రసూల్ అన్నదేవరపేట నుంచి స్కూటీపై చిట్యాల వైపు వస్తున్నారు. అన్నదేవరపేటకు చెందిన బొర్రా రామకృష్ణ చిట్యాల నుంచి అన్నదేవరపేటకు పొలం పనులు ముగించుకుని బైకుపై వెళ్తున్నాడు. వీరు చిట్యాల శివారుకు వచ్చేసరికి ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్లు ఎస్ఐ జి.చంటి తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం.. గురువారం ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అడపాల కోటమ్మ (61) పని నిమిత్తం ర్యాలి నుంచి రావులపాలెం వచ్చింది. తిరిగి ఆమె పనిముగించుకుని తన ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ వస్తుండగా తణుకు వైపు నుంచి రావులపాలెం బస్టాండ్ వద్దకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన బస్సును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో ఆమెను 108 అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాణ సంచా కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

అక్రమంగా బాణసంచాను నిల్వ చేసిన కేసులో పరారీలో ఉన్న వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. ఈనెల 17న చాగల్లు శివారు చిక్కాల రోడ్డులో ఎటువంటి అనుమతి లేకుండా బాణాసంచాను నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఐదుగురి నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పండూరి అన్నవరం పరారయ్యాడు. ఈనేపథ్యంలో గురువారం అన్నవరంను అరెస్టు చేసి ఎజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపర్చగా నిందితునికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

కత్తి తలపై పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని దూబచర్లలో పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కత్తి జారీ తలపై పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన సునీల్ పామాయిల్ గెలలు కోసేందుకు గురువారం కూలి పనికి వెళ్లాడు. గెలలు కోస్తుండగా ప్రమాదశాత్తు కత్తి జారీ సునీల్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోటనందూరు

కెఎ.అగ్రహారం సమీపంలో బైక్ అదుపుతప్పి ఎస్ఎస్.వెంకటనగరం గ్రామానికి చెందిన రేగడి దేవుడు (33) మృతి చెందినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఎస్ఎస్.వెంకటనగరం నుంచి కోటనందూరు మరొకరితో కలిసి బైకుపై వెళ్లాడు. తిరిగి వస్తుండగా రోడ్డుపై బైక్ స్కిడ్ అవ్వడంతో బైక్ అదుపుతప్పి పడడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి . స్థానికులు 108లో గాయపడిన వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. దేవుడికి బలమైన గాయం కావడంతో అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్మించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నగరంలోని గోదావరి నది ఒడ్డున చింతాలమ్మ ఘాట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహన్ని గుర్తించినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. మృతిని వయస్సు సుమారు 50 నుంచి 55 సంత్సరాలు ఉంటుందని, నల్లటి చారలు, నల్ల రంగు భట్టలు ధరించి ఉన్నాడని తెలిపారు. ఏదైన పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదయితే వివరాలు తెలపాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లను కోరారు. సమాచారం ఏదైనా ఉంటే త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు గాని, సెల్ నెంబర్లు 9440796532, 9490345517 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పెదపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి

ప్రజాశక్తి-పెదపూడి

సమాజంలో బాలికలు మహిళలపై జరుగుతున్న అత్యాచార నేరాల నివారణకు పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో కృషి చేయాలని ఎస్‌పి జి.బింధు మాధవ్ ఆదేశించారు. పెదపూడి పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయన ముందుగా పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతలు, ఏడాదిలో నేరాలు సంఖ్య, గంజాయి కేసుల నమోదుపై సమీక్షించారు. ఎస్ఐ ఎస్.తులసిరామ్, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ చైతన్య కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరరావు పుట్టినరోజు

ప్రజాశక్తి-గండేపల్లి

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు మండవల్లి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు స్థానిక వెంకటేశ్వర రైస్ మిల్ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ ఆసుపత్రి నుంచి వైద్య సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరరావుకు తీగల రాజు, పి.రఘునాథరాజు, షేక్ దావూద్ ఇబ్రహీం, టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు, బొల్లరెడ్డి రామకృష్ణ, శుభాకాంక్షలు తెలిపారు.

యానాం వార్తలు

కాలనీవాసులతో మాట్లాడుతున్న దినేష్, రాంమూర్తి

డ్రెయినేజీలు లేక వర్షంతో అవస్థలు

ప్రజాశక్తి - యానాం

రోడ్లు డ్రైనేజీలు లేక వర్షం వచ్చిన ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనకాలపేట గిరి కాలనీ, రాజబాబు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి ఆ నీటిలోంచి వెళ్ళవలసి వస్తోందని, స్కూల్ పిల్లలు, ఇతర పనులకు వెళ్లే వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇక వర్షాల సమయంలో నీరు నిల్వ ఉండి రోగాల బారిన పడుతున్నామన్నారు. అధికారులు, నాయకులు ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థాని దినేష్, నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి ఆ గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో అధికారులు నాయకులు చలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్ఎఒ అంకిత్ కుమార్ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోన సూరిబాబు, కోన జయరాజ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎఒ అంకిత్ కుమార్

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యానాం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండంతో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎఒ అంకిత్ కుమార్ సూచించారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. యానాం పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు ప్రైమరీ పాఠశాలలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, విద్యుత్ శాఖ ఎఇ మూర్తి, మత్స్యశాఖఅధికారి డి.గొంతియ్య, పిడబ్ల్యుడి అధికారులు జ్యోతిరాజు, బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో తొలి రోజు బాలురు, రెండో రోజు బాలికలు అండర్ 14, అండర్ 17 భాగాల్లో వాలీబాల్ కబడ్డీ, ఖోఖో, షటిల్, బాడ్మింటన్, చెస్, యోగ పోటీల్లో 10 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 120 టీములు పాల్గొన్నాయి. మండల స్థాయి విజేతలు డివిజన్ స్థాయిలో క్రీడల్లో పాల్గొంటారని ఎస్‌జిఎఫ్ఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాఠశాల పీడీ తోట వెంకటరాజు తెలిపారు. విజేతలకు ఎంఇఒలు వెన్నా శ్రీనివాసరావు, బి.శివప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు ప్రకాష్, కాళ్ల ప్రసాద్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు నరాల శ్రీహరి, గారపాటి శ్రీను, గారపాటి వరహాలు పాల్గొన్నారు.

ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ధాన్యంలో తేమ శాతాన్ని రైతు సేవా కేంద్రాలు వద్ద పరిశీలిస్తున్నామనివ్యవసాయ శాఖ ఎడి శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుత వర్షాలకు ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంటుందని, తేమ అధికంగా ఉంటే రైస్ మిల్లర్లు తక్కువ ధర చెల్లిస్తారన్నారు. ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు 17 శాతం కంటే తక్కువ తేమ ఉండాలని, అలా ఉంటే క్వింటాకు రూ.2,379, 75 కిలోల బస్తాకు రూ.1,790 చెల్లిస్తారని తెలిపారు. ప్రస్తుతం వరి పొలాల్లో సుమారు 25 శాతం వరకూ తేమ ఉంటుందని, ఆ తేమతో విక్రయిస్తే రైతులకు గిట్టుబాటు ధర దక్కదన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యప్రభ

గ్రామాల్లో ఎంఎల్ఎ సత్యప్రభ పర్యటన

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పర్యటించారు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో క్రీడామైదానం అభివృద్ధి చేయడానికి తమ సొంత నిధులు రూ.లక్ష అందజేసి పనులను ప్రారంభించారు. అనంతరం రాజవరం ఎంపిటిసి సోమరౌతు సీతారామస్వామి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించారు. ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి తండ్రి ఇటీవల మృతి చెందడంతో ఆమెను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన రౌతులపూడి మాజీ సర్పంచ్ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి బుచ్చి సీతమ్మ మహారాణి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, మాజీ ఎంపిపి భాస్కర్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు తామరాణ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆదిత్యలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కరుణాకర్ పొతుగంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైస్ చాన్సలర్ డాక్టర్ ఎంబి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, అసోసియేట్ డీన్‌లు ఎంవి.రాజేష్, డాక్టర్ వానతి, డాక్టర్ ఎం.వెంకటేశ్ హాజరయ్యారు.

ఆదిత్య కళాశాలలో కేన్సర్ పై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఐడిఎ ఆధ్వర్యంలో గురువారం రొమ్ము కేన్సర్ నివారణ, బాలికల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ, మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారులు

వరి పొలాలు, పంట కోత పరిశీలన

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గండేపల్లి

ప్రజాశక్తిలో ప్రచురితమైన రైతుల కష్టం దళారుల పాలు అనే కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయానికి రైతు ఈర్ల సూరిబాబును రప్పించి ఆయన సమస్యను తెలుసుకున్నారు. ఎందుకు ముందుగా కోత కోశారు, ఎంత నష్టం జరిగిందని తెలుసుకున్నారు. అనంతరం గండేపల్లి, మురారి గ్రామాల్లో కోతలు కోసే రైతులతో మాట్లాడారు. ముందే కోసిన పొలాలను పరిశీలించారు. తహశీల్దారు శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు పొలాల వద్దకు వెళ్లి కోతలు కోసిన పంటను పరిశీలించారు. పంటలను కోసి వర్షంలో తరలిస్తున్న రైతులకు అవగాహన కల్పించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా 27వ తేదీ వరకూ కోతలు కొయ్యరాదని సూచించారు. రైతులకు బరకాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు.

రైల్వే డిఆర్ఎం తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో గురువారం విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనా కియా కాలినడకన రైల్వే ట్రాక్ వెంబడి నడిచి తనిఖీలు చేపట్టారు. తొలుత కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఆయన సామర్లకోట చేరుకున్నారు. డిఆర్ఎం సామర్లకోట రైల్వే స్టేషన్‌లో పలు అభివద్ధి పనులను స్టేషన్ యార్డ్‌ను పరిశీలించారు. ఇటీవల రైల్వే ట్రాక్ భారీ వర్షానికి ముంపునకు గురైన సంఘటనపై డ్రైనేజీ విధానంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్ కె.రమేష్, ఎడిఇ ఎన్‌కె.ప్రభాకర్ రావు అన్ని విభాగాల సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పంట కాలువల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

పంట కాల్వల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గోదావరి తూర్పు డెల్టా చైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ అన్నారు. ఎండపల్లి పంట కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త వేయకుండా అరికట్టడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పంట కాలవల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

26న రిటైర్డ్ ఉద్యోగుల వేడుకలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 26న కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షన్ భవనంలో ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా బ్రాంచి గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టిఎన్ఎస్ఎన్‌పి.శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు కె.పద్మనాభం తెలిపారు. గురువారం పింఛనుదారుల భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. డిసెంబర్ 15న పింఛనుదారుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇబ్రహీం, అసోసియేషన్ల ప్రెసిడెంట్లు ఎన్.వెంకట్రావు, సిహెచ్‌వి.సరోజిని, జిల్లా సంఘం కోశాధికారి వి.శేషగిరి, రాష్ట్ర కార్యదర్శి షాజిదా తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్స్‌లో బాలికలకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

తుని గురుకుల బాలికల పాఠశాలలో బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.భూలక్ష్మి, కె.వరలక్ష్మి ఖండించారు. హాస్టల్ అధికారులు బాలికను బయటికి ఎలా పంపించారనే సంఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని, హాస్టల్స్‌లో బాలికలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి తమ పిల్లల భవిష్యత్తు కోసం గురుకుల హాస్టల్స్‌లో చేర్పిస్తున్నారని కానీ ఇలాంటి సంఘటనలతో పిల్లల తల్లిదండ్రులు భయం గుప్పెట్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కురుపాం హాస్టల్లో ఆహార విషపూరితమై ప్రాణాలు పోయిన సంఘటన మరవక ముందే తునిలో జరిగిన సంఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు.

'వైసిపి బలోపేతానికి కృషి చేయాలి'

ప్రజాశక్తి - జగ్గంపేట

పదవులు పొందిన వారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీలకులు ఒమ్మి రఘురామ్ సూచించారు. ఇటీవల ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షునిగా చెరుకూరి జయరాజ్, సాంస్కతిక విభాగసెక్రెటరీగా నీలపల్లి అప్పారావు, విద్యార్థి విభాగ కార్యదర్శిగా నియమితులైన రెడ్డి భానుప్రతాప్‌ను ఆయన గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులుగా కాక బాధ్యతగా తీసుకుని పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో, 2029 ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలపర్తి వీరబాబు, మల్లువలస శ్రీహరి, దత్తి శ్రీనివాసు, కొల్లు ఏసు, బత్తిన శ్రీను, మట్టాడి రవి కుమార్, కొత్తపల్లి మల్లన్న, కొల్లు రాంబాబు, గొంతి నాగబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మోల్ డే

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మోల్ డే ను నిర్వహించారు. ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు మాట్లాడుతూ రసాయన శాస్త్రంలో మోల్ అనే భావన చాలా ప్రముఖమైన పాత్ర పోషిస్తుందని, రసాయనశాస్త్రాన్ని అభ్యసించే ప్రతి విద్యార్థీ మోల్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మోల్, అవగాడ్రో సంఖ్య గుర్తుకి వచ్చే విధంగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 23న మోల్ డేని కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మోల్ రసాయన శాస్త్రంలో దాని అనువర్తనాలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్‌లైన్ క్విజ్‌లో వివిధ రాష్ట్రాల నుండి 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు, వారణాసి మల్లికార్జున శర్మ పాల్గొన్నారు.

పితాని బాలకృష్ణను అభినందిస్తున్న వైసిపి నాయకులు

పితానికి పలువురి అభినందన

ప్రజాశక్తి -తాళ్లరేవు

వైసిపి సిఇసి సభ్యునిగా పితాని బాలకృష్ణ నియమితులైన నేపథ్యంలో పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, పార్టీ నాయకులు కోరుకొండ చంటి, పెయ్యల కొండ బాబు, గంజా శ్రీనివాసరావు, అమలాపురపు రాజు ఆయనను సత్కరించారు.

వర్షంలోనూ కొనసాగిన రిలే దీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆర్‌టిసి బస్టాండ్‌ను వెంటనే పునరుద్ధరించి, బస్సులను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవి కుమార్ చేపట్టిన రిలే దీక్ష గురువారం భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా యథావిధిగా కొనసాగింది. ఈ దీక్షకు ఆర్‌టిసి పరిరక్షణ పోరాట సమితి నాయకులు సంఘీభావం తెలిపారు.

శిక్షణలో మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసాద్

ఉపాధిలో సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళికలో సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా 30 శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జాతీయ గ్రామీణాభివద్ధి శిక్షణ సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. నరేగా సాంకేతిక సహాయకులు, జూనియర్ ఇంజనీర్లకు తొలి బ్యాచ్ శిక్షణను సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ కెఎన్‌వి.ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పథకం పనులన్నీ ఇకపై 'యుక్తధార' పోర్టల్ సాంకేతిక పరిజ్ఞానంతోనే చేయాలని ఆయన సూచించారు. జిఐఎస్, జిపిఎస్, డ్రోన్ సాంకేతికలపై ఈ మూడు రోజుల పాటు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షణ ద్వారా ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలను మెరుగు పరచుకోవచ్చని ప్రిన్సిపల్ ప్రసాద్ అన్నారు. సామర్లకోటలో 8 బ్యాచ్ లుగా 320 మందికి ఈ శిక్షణ ఏర్పాటు చేశామని అన్నారు. చీఫ్ ఇన్స్ట్రక్టర్ డి.శ్రీనివాసరావు, డిడిఒ శర్మ, నరేగా అధ్యాపకులు సాగర్, మంగాలక్ష్మి, సూర్యావతి,

CHANGE OF NAME

I, **MADDALA SHRESTA**, D/o. Maddala Immaniel, D.No. 14-144/A, Kotta Colony, Seethanagaram, Undeswarapuram, E.G. District, A.P., Pin: 533293, I have changed my name from **MADDALA SMILY** (Old Name) to **MADDALA SHRESTA** (New Name). Hence forth Iam being called **MADDALA SHRESTA**, D/o. Maddala Immaniel, for all purpose.

CHANGE OF NAME

I, **GANTA LAKSHMI (New Name)** W/o. Gangadhar Previously called GANTA LAXMI KUMARI (Old Name), R/o.3-50/1, Battelanka Village Malkipuram Mandal, Dr Ambedkar Konaseema District. AP. Pin 533254. Now changed my name **from GANTA LAXMI KUMARI (Old Name) to GANTA LAKSHMI (New Name)** hence forth I will be Called as **GANTA LAKSHMI (New name)** for all purpose.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION, AMALAPURAM
HMOP No 206 of 2023

Between:
Palepu Darma Rao ...*Petitioner*
Vs
Palepu Kanaka Maha Lakshmi, W/o. Darmarao, D/o. Ardhani Rama Krishna, D No 3-56/2, Near Sai Baba Temple, Pallam, Katrenikona Mandal ...*Respondent*

The above named petitioner has instituted a petition U/Sec 13 (ia) and (ib) of Hindu Marriage Act against you and the same stands posted to **05-11-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court **at 10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court)
DVVS MURTHY, Advocate
Amalapuram Amalpuram
Dt 12-10-2025 Cell: 98483 44577

Change of Name & Date of Birth

I, **Akbar Basha Shiek**, S/o. Subedar Shiek, Resident of D.No.5-29, Near Water Tank, Samisragudem Village, Nidadavole, Nidadavole Mandal, E.G. District, hereby inform that in my **Passport No.K2207113**, my name and Date of Birth are wrongly mentioned in my passport i.e. **Shaik Akbar Basha (Old Name) & Date Birth** is **10-06-1977 (Wrong Date of Birth)** instead of **Akbar Basha Shiek (New Name). & Date of Birth 27-07-1984 (Correct Date of Birth)** Therefore, from today onwards, please use the correct name of my name as **Akbar Basha Shiek (New Name)** for all further purposes.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP30/2025 in OS.116/2020

Between:-
Pusarapu Leela Veera Venkata Krishna Prasad, S/o. Venkateswara Rao, Hindu, Male, 42 years Private Employee, D.No.2-11-64, Nidadavole, E.G.Dist. **...D.Hr**
And
1) Penugonda Vijayalakshmi and Others. **...J.Drs**
To.
3) Penugonda Nagamani, W/o.Late Suresh, Hindu, Female, 34 years, House Wife,D.No. 9-1-81, Main Road, Kovvur, E.G.Dist.
4) Penugonda Murali Krishna, S/o. Late. Suresh, Hindu, Male 12 years, D.No. 9-1-81, Main Road, Kovvur
5) Penugonda Jagadeeswari, D/o. Suresh, Hindu, Female, 10 yeas, D.No.9-1-81, Main Road, Kovvur, E.G.Dist. J.Drs 4 & 5 are being Minors represented by their natural Guardian and mother i.e.,3rd JDr Penugonda Nagamani.J, Drs

ఈ నెంబరు వారెంటు గ్రంధంలో ఆర్డర్ 21రూల్ 46 సి.పి.సి ప్రకారం నోటీసులు 3 టు 5 జెడిఆర్‌లకు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా అమలు జరుగనందున సబ్‌సిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలుకు కోర్టు వారి వల్ల ఉత్తర్వులు కాబడి **ది.29-10-2025**వ తేదీన ఉదయం **గం.10.30 ని॥లకు** 3టు5 జెడిఆర్‌లు హాజరు నిమిత్తం వాయిదా వేయడమైనది. కావున సదర్లు 3 టు 5 జెడిఆర్‌లు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

టి.యన్.వి.సూర్యప్రకాష్
డి. హెచ్.ఆర్ తరపున అడ్వకేట్

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. NO.31/2019, O.S. NO.44/2015

Between:-
శ్రీ శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి దేవస్థానం, కాకినాడ, By it's Founder Family Member **...DHR**
And
తోట ఆదినారాయణ, S/o సూర్యనారాయణ ,హిందూ, వ్యవసాయ & వ్యాపారం, అయినవిల్లి, అయినవిల్లి మండలం, డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా **...Jdr**

వేలం ప్రకటన
పై నెంబరు డిక్రీ ప్రకారం Dhr/వాదికి ఇందలి Jdr/ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు Jdr/ప్రతివాది స్వాధీన హక్కు భక్తములలో ఉన్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారి ఎదుట **ది.07-11-2025** వ తేదీన ఉదయం **గం॥10.30ని॥ల** లగాయితు వేలం వేయబడును. కావున పాటదారులు 1/4 వ వంతు ధరావత్తు సొమ్ముతో హాజరై వేలం పాడుకొనవచ్చును. ఇంకనూ అవసరమైన సమాచారమునకు Dhr అడ్వకేట్ ను గాని శ్రీ కోర్టు వారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం
ఇది వరలో తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుత డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా ,అయినవిల్లి మండలం, అయినవిల్లి గ్రామ పంచాయతీకి చెందిన జి. పల్లం RS.No.382/1 లో పూరా Ac.2-31 సెంట్లలో Ac.1-10 1/2 సెంట్లుకు హద్దులు:
తూర్పు: పంట బోది, **దక్షిణం:** పంట బోది
పడమర: పంట బోది, **ఉత్తరం:** శ్రీ శ్రీ రామ చంద్ర మూర్తి స్వామి వారి దేవస్థానం భూమి, ఇందలి రివాజు పంట నీరు నీటి మార్గములు సర్వం సహా
DHR Value: 2,21,000/-
Aimin Value:
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కళా వెంకట్రావు
Dhr తరుపు అడ్వకేటు
అమలాపురం,సెల్ :9440147955

In the Court of the Junior Civil Judge Anaparthi
O.S.No.37/2025

Between:-
Canara Bank, Anaparthi Branch, Anaparthi, Rep.by its Branch Manager & its Authorized Officer. **...Plaintiff**
And
Seeli Sundaramma(died)and Others **...Defendants**
D4. Seeli Kishore, S/o.(late) Seeli Sundaramma, Business, R/o. D.No.5-86, Ambedkar Nagar, Yeditha, E.G.Dist.

పై నెంబరు దావాలో 1వప్రతివాది Seeli Sundaramma చనిపోయినందున ఆమె వారసులైన 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మిహాజరు నిమిత్తం **ది.30-10-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్,కాకినాడ
సెల్.9866033899

IN THE COURT OF THE III ADDL. DISTRICT & SESSIONS JUDGE, KAKINADA
O.S.No.104/2016

Between:
Kanumuri Siva Gopal and others ...Plaintiff
and
Nalam Kameswara Rao & others ...Defendants
To: Defendants:
17) Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business, D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.
20) Yenduri Durga, W/o. Hanumantha Prasad Nageswar, C/o. Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో 17వ మరియు 20వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

భద్రిరాజు సుబ్బారావు
అడ్వకేటు, కాకినాడ, సెల్: 9390209021

NOTICE
IN THE HIGH COURT OF ANDHRA PRADESH : AMARAVATHI
C.R.P. 375 OF 2025

Between:
K.Nirmala Rao and Others ...Petitioners
and
Sanku Vijaya Kumar and Others ...Respondents

R1) Sanku Vijaya Kumar, S/o. Govinda Rajulu, aged 48 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R2) Sanku Lakshmi Sulochana, W/o. Vijaya Kumar, aged 44 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R5) Pulipati Prasad, S/o. Srirama Murthy, aged 39 years, D.No.17-5-3, Sappa vari veedhi, Seethampeta, Rajahmundry.

In the above matter the Hon'ble High Court of A.P. pleased to order notice on **26-9-2025** to you for appearance either personally or through Advocate after two weeks from the said order. Otherwise the matter will be disposed off in your absence.

M.BALANAGA SRINIVAS,
Advocate
High Court of Andhra Pradesh, Amaravathi